22న మంత్రి జోగి రమేష్ జిల్లా పర్యటన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఈ నెల 22న జిల్లాలో పర్యటించనున్నారు. ఆరోజు ఉదయం 7.30కు రోడ్డు మార్గంలో విజయవాడ నుంచి బయలుదేరి ఉదయం 11 గంటలకు వెలుగుబంద జగనన్న కాలనీ లే అవుట్‌కు చేరుకుంటారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తారు. అనంతరం అక్కడి నుంచి ఉ.11.30 గంటలకు బయలుదేరి రాజమహేంద్రవరంలోని కలెక్టరేట్‌కు చేరుకుంటారు. ఎన్‌పిఐపై తూర్పు గోదావరి జిల్లా సమన్వయ శాఖల అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకుని స్వల్ప విరామం తీసుకుంటారు. తరువాత అక్కడ నుంచి రోడ్డు మార్గం గుండా కాకినాడ జిల్లాకు బయలుదేరి వెళతారు.

పటిష్టంగా పరీక్షల నిర్వహణ

జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంకటజ్యోతిర్మయి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

న్యాయశాఖలో ఉద్యోగాల నియామకం నిమిత్తం ఈ నెల 21 నుంచి జనవరి 2వ తేదీ వరకూ నిర్వహించే రాత పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్ల ప్రధాన న్యాయమూర్తి పి.వెంకటజ్యోతిర్మయి తెలిపారు. స్థానిక జిల్లా కోర్టు కార్యాలయంలో పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, కళాశాలల ప్రతినిధులతో ఆమె మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఐదు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఇప్పటికే అభ్యర్థులకు హాల్‌టిక్కెట్లు జారీ చేశామన్నారు. హాల్ టిక్కెట్లను పొందడంలో ఇబ్బందులు ఎదురైతే హెల్ప్ డెస్క్ ఫోన్ నంబరు 0863-2372752, లేదా helpdesk-hc.ap@alij.gov.inను సంప్రదించాలని తెలిపారు. ఈ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రోజుకు మూడు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. డిసెంబర్ 23 ఉదయం ఒక షిఫ్ట్‌లో మాత్రమే పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9 నుంచి 10.30 వరకు మొదటి షిఫ్ట్, మద్యాహ్నం 12.30 నుంచి 2 వరకు

రెండవ షిఫ్ట్, సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు మూడో షిఫ్ట్‌గా రాత పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్షల నిమిత్తం పోలీస్ బందోబస్తు ఏర్పాటు, విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాలకు ఆయా సమయాల్లో ఆర్‌టిసి బస్సులు తిరిగేలా చూడాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు 1.30 గంటల ముందుగానే చేరుకోవాలన్నారు. పరీక్షా సమయానికి 15 నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రం తలుపులు మూసేస్తారన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోరన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు, తప్పని సరిగా ఏదైనా ఒక గుర్తింపు కార్డును తీసుకుని రావాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పిలు జి.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, ఆర్‌టిసి డిఎం ఎస్‌కె.షబ్నం, విద్యుత్ శాఖ అధికారులు కె.రాంబాబు, జి.ప్రసాద్, టిసిఎస్ ప్రతినిధులు హాజరయ్యారు.

పరీక్షా కేంద్రాల వివరాలు

ఐయాన్ డిజిటల్ జోన్ ఐడిజడ్ లుథర్‌గిరి (రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, రాజమహేంద్రవరం 533105) (ఎగ్జామ్ సెంటర్ టిసి కోడ్ 7954)

ఐయాన్ డిజిటల్ జోన్ ఐడిజడ్, అచ్యుతాపురం ఐఆన్ (రాజీవ్ గాంధీ కంప్యూటింగ్ అచ్యుతాపురం రైల్వే గేట్, కాకినాడ - 533004) ఎగ్జామ్ సెంటర్ టిసి కోడ్ 8027)

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, సురంపాలెం (ఆదిత్య నగర్, ఎడిబి రోడ్ - 533 437) (ఎగ్జామ్ సెంటర్ టిసి కోడ్ 1807)

ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్, సురంపాలెం (ఆదిత్య నగర్, ఎడిబి రోడ్ - 533437) (ఎగ్జామ్ సెంటర్ టి సి కోడ్ 1806)

ప్రగతి ఇంజినీరింగ్ కాలేజ్, సురంపాలెం (ఎడిబి రోడ్, కాకినాడ, సురంపాలెం- 533437) (ఎగ్జామ్ సెంటర్ టిసి కోడ్ 1301)

నిరసన తెలుపుతున్న దళిత కాలనీ వాసులు

సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి - నిడదవోలు

సమస్యలను పరిష్కరించాలంటూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో 17వ వార్డు దళితకాలనీ వాసులు మంగళవారం నిరసన తెలిపారు. కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు డొంక రమేష్ మాట్లాడారు. దళితుల ప్రాంతంలో సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. మున్సిపల్ స్కూల్ వెనుకన ఉన్న ఈ ప్రాంతం మూడు దశాబ్దాలుగా ఎదుగూబొదుగూ లేకుండా ఉందన్నారు. సబ్ ప్లాన్ నిధులు ఎస్‌సి ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలన్నారు. సిసి రోడ్లు, డ్రెయినేజీ నిర్మించాలన్నారు. చిన్నపాటి వర్షానికే వీధిలో నీళ్లు వారాలతరబడి నిలిచిపోతుందన్నారు. తీవ్ర దుర్వాసన రావడమే కాకుండా దోమలు, ఈగలకు ఆలవాలంగా నిలస్తుందన్నారు. గతంలో ఈ రోడ్డుకు మంజూరైన ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను మళ్లించి ఇతర ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారన్నారు. దళితుల ఓట్లతో అధికారంలోకొచ్చిన పాలకులు దళితుల సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమన్నారు. రిజర్వేషన్ పుణ్యమా అని గెలుపొందిన దళిత ప్రజా ప్రతినిధి మాట నెగ్గనీయటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేకుంటే సచివాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గుమ్మడి రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, కోవిద, మణి, ఉమామహేశ్వరి, ముప్పిడి భాను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్లతో ఆటో కార్మికులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణిమరాజు

సిఐటియు జిల్లా మహాసభ జయప్రదానికి ప్రచారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

సిఐటియు జిల్లా మహాసభర జయప్రదానికి ముమ్మరం ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించిన కరపత్రాలను మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.పూర్ణిమరాజు హాజరై మాట్లాడారు. ఈ నెల 22, 23 తేదీల్లో రాజమహేంవ్రరంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయాలన్నారు. కార్మికుల హక్కులను పాలకులు కాలరాస్తున్నారన్నారు. వీటిని రక్షించుకోవాల్సి అవసరం అందరిపైనా ఉందన్నారు. డిమాండ్ల సాధన, హక్కుల రక్షణకు ఈ మహాసభ దిశానిర్దేశం చేస్తుందన్నారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగులు ఆర్.ఇందిర, ప్రసాద్, దివ్య, సోమేశ్వరరావు, దేవి, జయమ్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆటో యూనియన్ నాయకులు సత్యనారాయణ, శ్రీను, రమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. సిఐటియు కొవ్వూరు పట్టణ 5వ మహాసభ మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బీరా రవి, వి.శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.సుందర్ బాబు మాట్లాడారు. నేటి పాలకుల విధానాలతో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు, కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మరోపక్క ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా చోద్యం చూస్తుందన్నారు. ఐదేళ్లకు ఒకసారి ఎన్నికైన పాలకులకు మాత్రం జీవితాంతం పెన్షన్ వస్తుంది కాని, ప్రభుత్వ రంగంలో పనిచేసిన ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వడానికి ఈ ప్రభుత్వాలు నిరాకరించడం సిగ్గుచేటన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల హక్కుల రక్షణ కోసం మరిన్ని పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు. దీనికి కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు పట్టణ కమిటీ గౌరవాధ్యక్షులుగా మైగాపుల నాగేశ్వరరావు, అధ్యక్షులుగా మద్దుకూరి దొరయ్య, ప్రధాన కార్యదర్శిగా బీరా రవి, కోశాధికారిగా సిహెచ్.మాణిక్యంబ, ఉపాధ్యక్షులుగా వీరా త్రిమూర్తులు, కొమ్మన రాముడు, ఎస్.బాపిరాజు వి.శ్రీదేవి దుర్గామణి, సహాయ కార్యదర్శులుగా కె.ప్రసాద్, జి.శ్రీను, పుష్పావతి, సిహెచ్ బ్రహ్మమ్మ, కమిటీ సభ్యులుగా జొన్నల రాంబాబు, మాణిక్ రెడ్డి హరిబాబు, మారెళ్ళ శ్రీను వీరభద్రం అమరావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి సుందర్‌బాబు

సాగునీటి సమస్యపై ఎంఎల్‌ఎకు వినతి

ప్రజాశక్తి -గోకవరం

ముసురుమిల్లి కాలువ సాగునీటి సమస్యను ప్రజాప్రతినిధులు ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబుకు దృష్టికి రైతులు మంగళవారం తీసుకెళ్లారు. గోకవరం మండలం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు బదిరెడ్డి నాగవెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగరమేష్ సమక్షంలో రైతులు కలిశారు. నీటి సమస్యను వివరించారు ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ చంటిబాబు స్పందించి ముసురుమిల్లి కాలువకు సంబంధించిన అధికారులతో మాట్లాడారు. పంటలు పూర్తయ్యేవరకు నీరు నిలుపుదల చేయరాదని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకూడదని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు వ్యవసాయ సలహా మండల సభ్యులు రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు

తాడిపర్రులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తాడిపర్రులో టిడిపి నిడదవోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటా పర్యటించి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టి ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, టిడిపి తాడిపర్రు గ్రామ అధ్యక్షులు పెండ్యాల గోవిందరావు, నిడదవోలు సత్యనారాయణ, గారపాటి సత్యనారాయణ, అక్కిన సుధీర్, కత్తుల సునీంద్రబాబు, నాయకులు పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టిడిపి అధికారంలోకొచ్చి చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. 35వ డివిజన్‌లో జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. 2024లో టిడిపికి విజయం ఖాయమన్నారు. మూడు న్నరేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కరగాని మాధవి, టిడిపి నాయకులు కరగాని వేణు, రాజమండ్రి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు యాళ్ల ప్రదీప్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఒక్క మోడీకి తప్ప... మరెవ్వరికీ వణకరయ్యా... అంతే కద్సార్...!!!

విద్యకు అత్యధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

చదువుకు పేదరికం అడ్డురాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ పలు పథకాలను అమలు చేస్తున్నారని రుడా చైర్మన్ షర్మిళరెడ్డి, నగర పాలకసంస్థ కమిషనర్ కె.దినేష్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఆనం కళా కేంద్రంలో జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా షర్మిళరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం 9 రకాల పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్పొరేట్ స్థాయిలో చదువుకునే వారికే పరిమితమైన బై జూస్ ఎడ్యుకేషన్ నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకూ ముఖ్యమంత్రి అందుబాటులోకి తెచ్చారన్నారు. విద్యతోపాటు విద్యార్థుల ఆరోగ్యం కోసం జగనన్న గోరుముద్ద ద్వారా మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. రుడా ఆధ్వర్యంలో 14వేల మంది విద్యార్థులకు పరీక్షా సమయంలో ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ పుస్తకాన్ని అందిస్తున్నామన్నారు. కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా పాఠశాలలను ఆధునికీకరిస్తూ కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారన్నారు. డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి హయాంలో ప్రజల వద్దకే పాలన అందిస్తున్నారన్నారు. ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి దిశగా తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి జగన్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, ప్రముఖ మానసిక వైద్యులు కర్రి రామారెడ్డి, నాయకులు మార్గాని నాగేశ్వరరావు, ఎమ్‌డి హరిఫ్, ఎస్‌కె.హసీనా, ఎస్.భవానిప్రియ, పోలు విజయలక్ష్మి, డిఐ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆనంకళాకేంద్రంలో జరిగిన సిఎం పుట్టినరోజు వేడుకలు

బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిచాలని జెసి ఎన్.తేజ్‌భరత్ హెచ్‌ఎంలకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా విధానంలో 'గుడ్ గవర్నెన్స్'పై ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాఠాశాలల నిర్వహణ, నాడు-నేడు పనులు, మధ్యాహ్న భోజన పథకం, టాయ్ లెట్స్ నిర్వహణ, 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రధానోపాధ్యయులు మరింత సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయులు హజరు వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేశారాన్నారు. టాయిలెట్స్ నిర్వహణ నిధులను సద్వినియోగం చేసుకోవడంలో పిఎంసిలతో సమన్వయం చేసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం లో చేపట్టవలసిన బోధన, బోధనేతర కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఇప్పటి వరకు సాధించిన ప్రగతిపై పాఠశాలల వారీగా సమీక్ష నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం డిఇఒ ఎస్.అబ్రహం మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా ప్రధానో పాధ్యాయుల బాధ్యతలు ఎంతో కీలకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో మరింత మెరుగైన బోధనా పద్ధతులు అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు.

శ్మశానం కోసం స్థలం పరిశీలన

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని దొండపూడి గ్రామ శివారులో సాగిపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు శ్మశానం కోసం అవసరమయ్యే స్థలాన్ని కొవ్వూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.గీతాంజలి, తహశీల్దార్ రవీంద్రనాథ్, సర్పంచ్ మల్లిపూడి అచ్చిబాబులతో కలిసి మంగళవారం పరిశీలించారు. 1.50 ఎకరాల భూమిని పరిశీలించారు. భూ యజమానితో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్ మాట్లాడుతూ కాలనీవాసులు శ్మశానం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాలనీవాసుల సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆయన స్పెషల్ కలెక్టర్‌ను కోరారు.

విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

ప్రజాశక్తి - కడియం

ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని మురమండ పిచ్చుగ కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న 83 మంది విద్యార్థులకు వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ స్వీయనిధులతో సమకూర్చిన యూనిఫామ్ లను మంగళవారం అందించారు. అనంతరం కళాశాల ఆవరణలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అయినవల్లి రుక్మిణి, ప్రిన్సిపల్ టిఎన్‌వి.వెంకటేశ్వర్లు, వైసిపి నేతలు గిరజాల బాబు, యాదల సతీష్ చంద్ర స్టాలిన్, తాడాల చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి బి.సరోజారాణి పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి - యంత్రాంగం

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని పలువురు వైసిపి నాయకులు అన్నారు. సిఎం జగన్ పుట్టిన రోజును పురస్కరించుకుని జిల్లాలో పలుచోట్ల మొక్కలు నాటారు. **గోకవరం** జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎంపిపి సుంకర శ్రీవల్లి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం అటవీ డివిజన్ అధికారి ఆదేశాల మేరకు పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి వెంకట్రావు, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, పిఎంసి చైర్మన్ కె.శ్రీనివాస్, ఎంపిడిఒ కెవిఎస్ఎస్.మూర్తి, కార్యదర్శి టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. రంపయర్రంపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ ఎస్.గుప్త, సర్పంచ్ బాదంపూడి హర్షిత, తంటికొండ దేవస్థానం ధర్మకర్త పాటి చిన్నబ్బాయి, మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ, వైసిపి గ్రామ కమిటీ కన్వీనర్ కర్రి శివరామకృష్ణ, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు. **గోపాలపురంలో** సచివాలయం-3లో ఎంఎల్ఎ తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం 100 మందికి దుప్పట్లు అందించారు. పేద మహిళకు రూ.10వేల సాయం అందించారు. పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, ఎఎంసి చైర్మన్ జనార్ధన్, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యులు కె.లలిత, ఇళ్ల భాస్కరరావు, గోపాలపురం సొసైటీ చైర్మన్ కూసం రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్రస్పోర్ట్స్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి,సర్పంచ్ పైడి శిరీష పాల్గొన్నారు.

గోకవరంలో మొక్కలు నాటుతున్న ఎంపిపి శ్రీవల్లి

నాయీ బ్రాహ్మణుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - గోపాలపురం

నాయీ బ్రాహ్మణుల సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఏర్పాటైంది. మంగళవారం మండలంలోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో ఈ ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా జగత అరవలరాజు ఎన్నికయ్యారు. మండలంలో రాజకీయాలకు అతీతంగా సంఘం అభివృద్ధికి, నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. అందరూ సంఘం కార్యాక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమస్యలపైనే కాకుండా సామాజిక బాధ్యతగా నిరుపేదలకు సేవలు అందించాలని కోరారు. ఉపాధ్యక్షులుగా అయ్యంకి గంగరాజు, కార్యదర్శిగా జగతా రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా తణుకు వెంకటేశ్వరరావు, కోశాధికారిగా తురాయి సత్యనారాయణ, అయ్యంకి రవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - కడియం

ఇచ్చిన హామీ నిలబెట్టుకుని ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని యుటిఎఫ్ మండల కమిటీ డిమాండ్ చేసింది. కాంప్లెక్స్ స్థాయి సిపిఎస్ మినీ సదస్సు మంగళవారం వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ కాంప్లెక్స్ అధ్యక్షులు భారతి, ప్రధాన కార్యదర్శి సిహెచ్‌వి.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. యూనియన్ మండల అధ్యక్షులు బిఎవి.ఆనంద్‌కుమార్, యుటిఎఫ్ ప్రతినిధులు చిలుకూరి శ్రీనివాసరావు, సాకా అనిత, అబ్బాయి, వి.శాస్త్రి, దొరబాబు, శివరామకష్ణ తదితరులు ప్రసంగించారు. అనంతరం సిపిఎస్ రద్దు చేయాలని నినాదాలు ఇచ్చారు. హై స్కూల్ శాఖ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఊనగట్ల విద్యార్థులు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని ఊనగట్ల జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. బ్రాహ్మణగూడెం జిల్లా పరిషత్ హైస్కూలులో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్-14, 17 విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చారని హెచ్‌ఎం టిఎస్.రామానుజన్ తెలిపారు. గుడాల నాగభవాని, పుల్లూరి మౌనికసాయి, బొల్లా భానుశ్రీ, చిట్టి రాహుల్ బాల్‌బ్యాడ్మింటన్ విభాగంలో ఎం.శరత్ క్రికెట్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు లెనిన్‌బాబులను పిఎంసి చైర్మన్ ఎం.శివన్నారాయణ, పాఠశాల అభివద్ధి కమిటీ సభ్యులు నందిగాం శ్రీను, ఉపాధ్యాయులు అభినందించారు.

100 మంది టిబి రోగులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి- ధవళేశ్వరం

వేమగిరిలోని శ్రీ సర్వరాయ సుగర్స్ లిమిటెడ్ సంస్థ వంద మంది టిబి బాధితులను దత్తత తీసుకుని ఆరు నెలల పాటు పౌష్టికాహారం అందించేందుకు ముందుకొచ్చిందని క్షయ, ఎయిడ్స్ నిర్మూలానాధికారి డాక్టర్ ఎన్.వసుంధర తెలిపారు. మంగళవారం స్థానిక వేమగిరిలోని సంస్థ బాట్లింగ్ యూనిట్‌లో క్షయ బాధితులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేసింది. ధవళేశ్వరం టిబి యూనిట్ నుంచి 67 మంది బాధితులు, కడియం టిబి యూనిట్ నుంచి 33 బాధితులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా సంస్థ సిఎఫ్ఒ శ్రీధర్ మాట్లాడారు. ప్రధానమంత్రి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో నిక్షయ మిత్రులుగా అందరూ భాగస్వాములై టిబిని పారదోలాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ మేనేజర్ కృష్ణమూర్తి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ స్వప్న, సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



పౌష్టికాహార కిట్లు అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

సోషల్ మీడియాలో వార్తలు అవాస్తవం

బిక్కవోలు : బిక్కవోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకొన్నవారు బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు డ్రా అయిపోతున్నట్లు ఇటీవల కాలంలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తమని బిక్కవోలు సబ్ రిజిస్ట్రార్ కెవిఎస్.కుమారి స్పష్టం చేశారు. మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ నమ్మరాదని తెలిపారు. బాధితులు ఎవరైనా రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఐ బుజ్జిబాబు మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒటిపి, పిన్ నెంబర్ ఎవరికీ చెప్పరాదన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులు నుంచి కాల్ వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

వాలీబాల్ పోటీల్లో చాగల్లు విద్యార్థి ప్రతిభ

చాగల్లు : మండలంలో నేలటూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో చాగల్లు హై స్కూల్ విద్యార్థులు కష్ణవంశీ, అనిల్ ప్రతిభ కనబర్చారని పీడీ జె.విజయలక్ష్మి తెలిపారు. రాష్ట్ర ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమ్‌చంద్‌ను పిఎంసి చైర్మన్ భగవాన్, హెచ్‌ఎం వీర్రాజు, శ్రీను, ఉపాధ్యాయులు అభినందించారు.

తల్లీ కూతుళ్లను ఆసుపత్రికి తరలిస్తున్న వైద్య సిబ్బంది

కరోనా భయంతో ఇంట్లోనే తల్లీకూతుళ్లు..

ప్రజాశక్తి-కాజులూరు

మానసిక వ్యధతో ఇంటికే పరిమితమైన తల్లీ కూతుళ్ల ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుయ్యేరు గ్రామంలో తల్లీ కూతుళ్లు కన్నీడి మణజ, దుర్గా భవాని కరోనా కాలం నాటి నుంచీ ఇంటికే పరిమితం అయ్యారు. సూరిబాబు, మణి, దుర్గ భవాని పంచాయతీ సమీపంలో నివసిస్తున్నారు. భర్త కూరగాయల వ్యాపారం చేస్తుండగా భార్య మణి, కూతురు దుర్గాభవాని కరోనా నాటినుండి భయంతో ఇంటికి పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో భర్త సూరిబాబు సోమవారం భార్య ఆరోగ్యం క్షీణించడంతో దుగ్గుదుర్రు పిహెచ్‌సికి వారిని వైద్య సిబ్బంది పోలీసుల సాయంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-రౌతులపూడి

అర్హత ఉన్న అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే వైసిపి ప్రభుత్వం లక్ష్యమని ప్రతిపాడు ఎంఎల్‌ఎ పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు మంగళవారం మండల కేంద్రమైన రౌతులపూడిలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. రెండో సచివాలయం పరిధిలోని నివాసితుల ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్జమ్మ, ఉప సర్పంచ్ భాస్కర్ బాబు, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, ఎంపిడిఒ ఎం.గోవిందు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎన్నికైన కార్యవర్గం

సిఐటియు కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఏలేశ్వరం

సిఐటియు అనుబంధ సంఘాల నుంచి మండల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని పన్ను బారాలను వేస్తున్నాయన్నారు. చెత్త పన్నులు కరెంట్ బిల్లులు విపరీతంగా పెంచారు అన్నారు. మండల అధ్యక్షురాలుగా కాకరపల్లి సునీత, కార్యదర్శుల పిల్లా రాంబాబు, ఉపాధ్యక్షులుగా సుందరపల్లి సూరిబాబు, భవాని, ఎం రామలక్ష్మి, సహకార్య దర్శులుగా ఖాసి, డి.మరియ, సిహెచ్ వెంకటలక్ష్మి, కె.సత్యవేణి, కార్యవర్గ సభ్యులుగా ధనబాబు, ఎస్.భవాని, అమలావతి, ఎం.శ్రీలత, షేక్ సుభాని న్నికయ్యారు.

పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలి

ప్రజాశక్తి -అమలాపురం

స్వయం సహాయక సంఘాలను ఒక తాటిపైకి తీసుకుని వచ్చి పేదరిక నిర్మూలన కార్యక్రమాలు వర్తింపజే స్తూ పేదరికం జయించే విధంగా గ్రామం మండల జిల్లా సమాఖ్యలు పాటుపడాలని డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్ పేర్కొన్నా రు. మంగళవారం స్థానిక ఎయిమ్స్ కళాశాల్లో జిల్లా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. జిల్లాలో ఉన్నటువంటి స్వయం సహాయక సంఘాల పనితీరు గ్రామ సంఘాల పనితీరు మండల సమాఖ్యల పనితీరు బ్యాంకు లింకేజీ రుణాలు కల్పన, ఉన్నతి, స్త్రీనిధి చేయూత మహిళా మార్టులు ఏర్పాటు, బీమా పథకా లు వర్తింపు,ఆరోగ్యం పౌష్టికాహారం ఇత్యాది అంశాలపై సమీక్షించారు పథక సంచాలకులు మాట్లాడుతూ అర్హత గల సంఘా లకు రుణాలు కల్పిస్తూ స్వయం ఉపాధి కల్పన దిశగా సమాఖ్యలుపాటుపడాలని సూచించారు. స్త్రీ నిధి ఉన్నతి పథకాల ద్వారా సంఘాల సాధికారత దిశగా చేయూతనందించాలన్నారు. ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా మంజూరు చేసే రుణాలు చేయూత నిధులను ఆసక్తి గల రంగంలో పెట్టుబడులుగా పెట్టి పదిమందికి ఉపాధిని కల్పిస్తూ ఉన్నతంగా జీవించాలని సంఘ సభ్యులకు సూచించాలన్నారు. ప్రతి రూపాయి పెట్టుబడి రంగంలో వినియోగిస్తూ సుస్థిరమైన జీవనోపాదులు పొందాలన్నదే ప్రభుత్వ ఆకాంక్షని ఆ దిశగా మహిళా సాధికారతకు సమాఖ్యలు తోడ్పాటునందించాలన్నారు జిల్లా సహకార అధికారి రాధాకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సంఘటితంగా ఎదగాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. మహిళలలో సంఘటిత శక్తి చాలా గొప్పదని ఆ దిశగా మహిళా సాధికారతను సాధించేందుకు జిల్లా సమాఖ్య ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సమాఖ్య ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

కేశనకుర్రుపాలెం జెడ్‌పి పాఠశాల విద్యార్థినులతో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఐ.పోలవరం

వివిధ జిల్లాల్లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో పలువురు విద్యార్థులు ఎంపిక య్యారు. కేశనకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కేశనకుర్రుపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థినులు సిహెచ్.స్వప్న, వి.శ్రావణి షూటింగ్ బాల్ క్రీడలకు రాష్ట్ర స్థాయిలోఎంపికైనారు. వీరిని ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణరాజు, సర్పంచ్ బీర సత్యకుమారి, పాఠశాల కమిటీ ఛైర్మన్ ఎం.మాధురీ లత, హెచ్‌ఎం ఎం.త్రినాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్‌కె.దుర్గా ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

అర్చకునికి రూ.20 వేల సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరు జనార్ధన స్వామి దేవస్థానం ఆలయ అర్చకులు ఖండవిల్లి వెంకట సత్య ప్రభాకర్ చార్యులు (చిన్న పంతులు) అనారోగ్యానికి గురయ్యారు. ఇటీవల పేగు సంబంధిత వ్యాధి నివారణకు శస్త్రచికిత్స చేయగా విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీమురళీకష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు అర్చకుని పరామర్శించి, కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి మంగళవారం రూ.20 వేల నగదు, 50 కేజీల బియ్యాన్ని పాపారావు అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవిధమైన అవసరం వచ్చిన కుటుంబానికి వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు.


సాయం అందజేస్తున్న పాపారావు

సంపూర్ణంగా సంక్షేమ పథకాల అమలు

ప్రజాశక్తి-సామర్లకోట

అర్హులందరికీ సంపూర్ణంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం స్థానిక బలుసుల పేటలోని అల్లూరి సీతారామరాజు పార్క్ వద్ద సచివాలయం వద్ద 13 వార్డు సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంపూర్ణంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. పేదవాడు అందరికీ సొంత ఇల్లు ఉండాలని లక్ష్యంతో సొంత ఇంటిని నిర్మాణం చేసే కార్యక్రమాన్ని జగన్ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, ఛైర్‌పర్సన్ ఊబా జాన్ మోజేష్, కౌన్సిలర్లు పాగా సురేష్ కుమార్, ఆవాల లక్ష్మీనారాయణ కో ఆప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావు, అధిక సంఖ్యలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కేక్ తినిపిస్తున్న దొరబాబు

బహుళ అంతస్తుల భవనాలపై దృష్టి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

బహుళ అంతస్తుల భవనాల నుంచి ఉత్పత్తి అయ్యే తడి- పొడి చెత్త, హానికర వ్యర్థాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు పారిశుధ్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన కాకినాడ 47వ డివిజన్ వీర్ కమల్ థియేటర్, షిరిడీ సాయిబాబా ఆలయం ప్రాంతంలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బహుళ అంతస్తుల భవనాల్లో చెత్త సేకరణపై ఆరా తీశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సెల్లార్లో పెద్ద డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేయడం వల్ల చెత్త సేకరణ సులభతరం అవుతుందన్నారు. ఆయా ప్లాట్‌లలోని యజమానులు తడి- పొడి చెత్తను సెల్లార్లలోని పెద్ద డస్ట్ బిన్లలో వేసేలా చైతన్యవంతం చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారని, మిగిలిన ప్రాంతాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగితే చెత్త సేకరణ మరింత సులభతరమవుతుందన్నారు.

తేనె మంచు నివారణపై అవగాహన

పెద్దాపురం : ప్రస్తుత మామిడి సీజన్‌లో తేనె మంచు పురుగు ఆశించడం వల్ల మామిడి దిగుబడి తగ్గే అవకాశం ఉన్నందున మామిడి రైతుల్లో ఈ పురుగు నివారణపై అవగాహన పెంచుతున్నట్టు పెద్దాపురం మండల ఉద్యానవన శాఖ అధికారి ఎన్.సుజాత తెలిపారు. మంగళవారం మండల పరిధిలో జీడి మామిడి తోటలను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ కాకినాడ జిల్లా పరిధిలో 7,700 హెక్టార్లలో జీడి మామిడి తోటలు సాగు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పూత ఆలస్యమైందన్నారు. కొన్ని తోటల్లో పూత మొగ్గ దశలో ఉందన్నారు. ఈ సమయంలో తేనె మంచు పురుగు ఆశించే ప్రమాదం ఉందన్నారు. ఈ పురుగులు తేనె వంటి జిగురు పదార్థాన్ని విసర్జిస్తాయని, ఈ జిగురుపై శిలీంధ్రాలు చేరి నల్లటి మసి పూసినట్లుగా ఆకులు, పూల కొమ్మలు నల్లబడతాయన్నారు. అనంతరం పూతరాలిపోతుందన్నారు. మార్చి నెలాఖరి వరకు ఇది ఉధతంగా ఉంటుందన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెడితే మంచిది

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి జనసేన పార్టీ కార్యకర్తలపై దృష్టి పెట్టేకంటే కాకినాడ నగరంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జనసేన నగర ఇన్‌ఛార్జి ముత్తా శశిధర్, నగర అధ్యక్షుడు సంగిశెట్టి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్యలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిద్ధార్థ నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నాయకులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి జనసేన పార్టీపై వ్యక్తిగత ఆరోపణలకు దిగడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. జనవరి 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువత భవిష్యత్ కోసం జనసేనాని పవన్ కార్యాచరణకు ప్రణాళిక రూపకల్పన చేయనున్నారని తెలిపారు. ఇందు కోసం భారీ ఎత్తున యువత రణస్థలం చేరేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో జనసేనకు చెందిన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముత్తా శశిధర్

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేగుళ్ల

అధ్వాన రహదారులతో అవస్థలు

ప్రజాశక్తి -మండపేట

మారేడుబాకలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉండటంతోప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం మూడున్నర సంవత్సరములలో నాలుగుసార్లు కరెంట్ చార్జీలు, మూడు సార్లు బస్సు చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పసలపూడి శ్రీనివాస్, గడి రాంబాబు, కొప్పిశెట్టి వాసు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు బిళ్లకుర్రు గ్రామంలో మంగళవారం ఎంపిటిసి సభ్యులు చిత్రపు ఆనందబాబు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కక్ష సాధింపులే చర్యగా వ్యవహరిస్తున్న అధికార ప్రభుత్వం ఆటలు ఇంకెన్నాళ్లు సాగవని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కందికట్ల సత్యవతి. వర్మ, పెంటారావు ,సరేల రాజబాబు, నల్లా రమణ, పల్లి ఏసు ఇతరులు పాల్గొన్నారు

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

నిరుద్యోగ యువత జాబ్ మేళాలో పాల్గొని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి అన్నారు. పి.గన్నవరం గ్రేస్ డిగ్రీ కళాశాల్లో కొండేటి ఫౌండేషన్, వికాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పట్టుదలతో నైపుణ్యం పెంపొందించుకుంటే విజయం సాధ్యమని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ఎంఎల్‌ఎల సహకారంతో 25 మల్టీ నేషనల్ కంపెనీలతో సుమారు 1500 ఉద్యోగాల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొండేటి ఫౌండేషన్ వికాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో జిల్లా ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి పాల్గొని ఇంటర్వ్యూ లో ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్‌పి సిహెచ్. సుధీర్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపిపి నేతల నాగరాజు, సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు తోలేటి బంగారు నాయుడు, సర్పంచ్‌లు కుసుమ చంద్రకళ, పితాని చంద్రకళ, దొమ్మేటి పార్వతీ, తోరం సత్యనారాయణ, చెల్లుబోయిన శివరామ సుబ్రహ్మణ్యం, మద్దాల బాబూరావు, కడి అరుణకుమారి, నూకపెయ్యి ప్రసన్నకుమార్, బీర వెంకమామంబ, అంబాజీపేట సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు తరపట్ల మోహన్‌సింగ్ బాబూరావు, కోట బేబీరాణి, పితాని మంగాదేవి, దొంగ నాగేశ్వరరావు, కాంగ్రేగుల శ్రీనివాసరావు, అంబాజీపేట, నగరం ఎఎమ్‌సి ఛైర్మన్లు వేటుకూరి వెంకటరామరాజు, నక్కా కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి సుధీర్‌కుమార్ రెడ్డి

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి -రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెల్ల యనమదల రోడ్లో పేకాట శిబిరంపై ద్రాక్షారామ పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా 8 మంది అరెస్ట్ చేసి వారి వద్ద రూ. 37,750ల నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి ద్రాక్షారామ ఎస్‌ఐ వినోద్ దర్యాప్తు చేస్తున్నారు.

గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష

ప్రజాశక్తి -అమలాపురం

స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గృహ నిర్మాణాల పురోగతికి సంబంధించి లేఔట్లలో సదుపాయాలు కల్పన, నాన్ ఒటిఎస్, ఒటిఎస్ పనుల పురోభివద్ధి, వివిధ స్థాయిల్లో గృహ నిర్మాణాల పురోగతిని మండలాల వారీగా హౌసింగ్, పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యుఎస్, ట్రాన్స్‌కో, ఇంజినీర్లతో కలెక్టర్ హిమాన్షు శుక్లా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు సంబంధించి నిర్దేశిత కార్యాచరణ ప్రణాళికలు ప్రకారం పర్యవేక్షణ లోపాలు తలెత్తకుండా ఇంజినీర్లు పూర్తి సమన్వయం వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలపై ఇంజినీర్ ద్వారా ఆరా తీయగా కాలనీలలో మురుగునీరు పారేందుకు డ్రైనేజీ వ్యవస్థ చివరి వరకు కల్పించాలని సొంతంగా స్థలం కలిగి వారికి ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నారని ఇంజినీర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ నెలాఖరు నాటికి ఒటిఎస్ ద్వారా సదుపాయాల కల్పనకై నిర్దేశించిన పనులను అన్నింటిని పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో ఉన్న లేఔట్లల్లో జరుగుతున్న ప్రస్తుత గృహ నిర్మా ణాల పురోగతిపై కలెక్టరు అధికా రులతో చర్చించారు. జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు అధికారులు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికల ద్వారా చర్యలు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. నవ రత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం కింద జిల్లాలో చేపట్టిన నిర్మాణాలకు సంబంధించి లేఔట్లలో జరుగుతున్న గృహ నిర్మాణాల పై అధికారులు దృష్టిసారించాలన్నారు. ఆప్షన్ త్రీ కింద గృహ నిర్మాణాలను గుత్తేదారులకు అప్పగించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మా ణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్ ఇతర సామగ్రి అంతా అందుబాటులో ఉన్నందున నిర్మాణ పనులు వేగవంతం చేసి స్టేజ్ కన్వర్షన్ జరిగే విధం గా చూడాలన్నారు. గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు విద్యుత్, తాగునీరు కనెక్షన్లతో పాటు ఇతర మౌలిక సదుపాయా లను కల్పించాలని కలెక్టరు అధికారులకు స్పష్టం చేశారు. ఇల్లు నిర్మించుకునే లబ్ధిదా రులకు రూ. 1.80లక్షలతో పాటు ఇసుక ఉచితంగా లభిస్తోందని, సిమెంట్, ఇనుము తదితరాలు రాయితీ తో అందించటంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు డ్వాక్రా రుణంగా రూ.35 వేలు కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి గృహం ఉండాలనే లక్ష్యంతోపాటుగా ప్రజలు జీవన విధానానికి అనువుగా అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వపరంగా కల్పించాల న్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ ధ్యాన చంద్ర, హౌసింగ్ పీడీ సిహెచ్.బాబురావు, ఆర్‌డబ్ల్యు.ఎస్ ఎస్‌ఇ సిహెచ్‌ఎన్‌వి.కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్‌ఇ చంటిబాబు గృహ నిర్మాణ సంస్థ పంచాయతీ రాజ్ విభాగాలకు చెందిన ఇంజినీర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-పెద్దాపురం

ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు మంగళవారం నిర్వహిచిన బహుమతి ప్రదానోత్సవ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. అవగాహన ద్వారానే వినియోగదారులు న్యాయం పొందగలుగుతారన్నారు. ఈ సభలో విజేతలకు బహుమతులు, పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కె.శ్రీదేవి, వైస్ ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మి, కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, చింతా శ్రీనివాసరావు, ఎం.భాస్కర్‌రావు, కెవిపి.లక్ష్మి, వి.శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలపై ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఎపి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని భోజన విరామ సమయంలో డిపో మెయిన్ గేట్ వద్ద ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో కార్యదర్శి యుబిఎం.కుమార్ మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగులు చేసిన పేమెంట్ రావట్లేదన్నారు. విలీనం తర్వాత ప్రమోషన్ తీసుకున్న వారికి 11వ పిఆర్‌సి అమలు చేయాలని, వర్క్ షాప్ టైర్ షాప్ మెకానిక్‌లకు మంత్లీ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్విఎస్ నారాయణ, వి.నల్లయ్య, జిఎస్.నారాయణ, బి.నాని బాబు, పల్ల ప్రసాదరావు, నాగార్జున, అనురాధ, అమ్ములు ఉన్నారు.

26న సిపిఐ బహిరంగ సభ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సిపిఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న బహిరంగ సభ జరుగుతుందని దీన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మధు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయములో బహిరంగ సభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ బహిరంగ సభలకు సిపిఐ జాతీయ నేత అక్కినేని వనజ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సప్ప రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జ్యోతి రాజు, చింతలపూడి సునీల్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి.సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆకుల రామకృష్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు

సభ జయప్రదం పట్ల కృతజ్ఞతలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలో ఈనెల 18వ తేదీన నిర్వహించిన శెట్టిబలిజ ఆత్మ గౌరవ సభను జయప్రదం చేసిన సంఘీయులకు సభా నిర్వహణ కమిటీ కన్వీనర్ కోడి ప్రవీణ్, కో కన్వీనర్లు వాసంశెట్టి గంగాధర్, పిన్నింటి ఏకబాబు కతజ్ఞతలు తెలిపారు. స్థానిక విఎల్ పురంలో ఉన్న శెట్టిబలిజ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రవీణ్ మాట్లాడారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి భారీఎత్తున తరలివచ్చి శెట్టిబలిజల ఆత్మగౌరవాన్ని కాపాడేలా సభ నిర్వహణకు సహకరించారని హర్షం వ్యక్తం చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సష్టించినా వాటిని దాటుకుని సభను విజయవంతం చేశామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కడలి రామకీష్ణ, పిల్లి శ్యామ్ కుమార్, ఆనెం బ్రదర్స్, పితాని పైడిరాజు పాల్గొన్నారు.

ఒరిజనల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ బోడ ఆశీర్వాధమ్ W/o. వెంకటరమణ, డో.నెం: 21-8-12 కోర్లంపేట, రాజమండ్రిలో నివసిస్తున్నాను. నాయొక్క ఒరిజనల్ దస్తావేజు నెం: 3555/1976 తేదీ : **12-10-1976 SRO** రాజమండ్రి నెంబర్లు గల ఒరిజనల్ దస్తావేజు **ది.18.12.2022వ** తేదీన గోకవరం బస్టాండ్ వద్ద గల భాస్కర్ జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. నా క్లయింట్ ఎంతవెతికినా కనిపించలేదు. కనుకపైన తెలిపిన దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

డి.వి.కృష్ణరావు, అడ్వకేట్
D.No. 25-1-45, జయకృష్ణపురం,
కంబాలచెరువు, రాజమహేంద్రవరం
సెల్ : 94900178358

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT AT :: HYDERABAD
O.S. No. 1513 of 2017
BETWEEN
M/s Acurite Contractors and Engineers .... Plaintiff
AND
Ruthula Shankar Rao ....Defendant
To
Ruthula Shankar Rao, S/o R.Venkata Ramana Aged 33 years, Occ. Business, R/o 15'11'419, Kadavari Street, Kakinada, E.G. District, A.P

Please take notice that my client filed the above Suit O.S.No.1513 of 2017 for the relief of Money & other Reliefs and the sae is now posted to 30-12-2022 for your appearance and written statement if any. Hence you are requested your appearance either in person or through your advocate on 30-12-2022 before the above said court.

Peri Venkata Ramana
Rasheeda Thabassum
Ch.Avinash Kumar
Mohammed Imran Khadeer
Advocates,
Flat NO.102,
Narvens Vaishno Sudhaam,
Gulmohar Avenue, Somajiguda,
Hyderabad -500082

నేరాలు ఘోరాలు

కోడి కత్తుల స్వాధీనం

ఏలేశ్వరం : సంక్రాంతి దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన దాడుల్లో ఏలేశ్వరం పోలీసులు మంగళవారం 100 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ మాట్లాడుతూ కోడి పందాలు నిర్వాహకులపై నిఘా ఉంచి కోడి పందేలకు కత్తులు తయారు చేసే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 100 కత్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు. రానున్న నూతన సంవత్సర, సంక్రాంతి దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మాణిక్యం ఉన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 233/2021
in O.S. 928/2021
Between:
నల్లమిల్లి వీర ప్రభాకరరెడ్డి ...పిటీషనర్ / వాది
మరియు
పాలకొల్లు మహాలక్ష్మి ...రెస్పాండెంట్ / ప్రతివాది
To, The Respondent / Defendant :
Palakollu Mahalakshmi,
S/o. Appanna, D.No. 8-22,
Near Post Office, Indrapalem,
Kakinada Rural Mandal.

పై నెంబరు పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. వాది గారు తనకు మీ వద్ద నుండి రావలసిన బాకీ వసూలు నిమిత్తం పై దావా వేసి అందులో మీ రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ జప్తు కోరుతూ పై పిటిషన్ దాఖలు చేసియున్నందున మీకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్ననూ **ది. 06-01-2023 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై సదరు అభ్యంతరములను తెలియచేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. అట్లు హాజరు కాని ఎడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

జె.ఆర్.వి.యస్.వి. సాగర్
వాది తరపు అడ్వకేట్
కాకినాడ.
ది.20-12-2022 కాకినాడ, సెల్: 9949228605

మహారాజశ్రీ కాకినాడ 6వ జిల్లా జడ్జివారి కోర్టు
G.O.P. No. 72 of 2022
Between:
కోటిపల్లి వీరభారతి
(In the matter of Minor Children
1) కోటిపల్లి వంశీకృష్ణ,
2) కోటిపల్లి నిఖిలదేవి,
3) కోటిపల్లి రిషితదేవి) ...పిటీషనర్స్
మరియు
నిల్ ...రెస్పాండెంట్స్

శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, పిటీషనర్స్‌కు చెందిన పనసపాడు గ్రామములో సర్వే నెం. 263/2లో పూరా య. 1-96 సెంట్లు భూమిలో య. 0-30 సెంట్లు. దీనికి తూర్పువైపున గల య. 0-20 సెంట్లు భూమిని మైనర్ల తాలూకు 3/5వ వంతు వాటా ఆస్తిని అమ్ముటకు కోర్టువారి పర్మిషన్ నిమిత్తం పిటీషను దాఖలు చేసినారు. సదరు విషయమై ఎవరికి ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ **ది. 18-01-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** ప్లీడరు గారి ద్వారా కానీ, స్వయముగా కానీ హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవచ్చును. లేని ఎడల ఏమీ లేవని భావించబడును.

అద్దేపల్లి మురళీధర్
పిటీషనర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ
ది.20-12-2022 సెల్: 9849170270

ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 928/2021
Between:
నల్లమిల్లి వీర ప్రభాకరరెడ్డి ...వాది
మరియు
పాలకొల్లు మహాలక్ష్మి ...ప్రతివాది
To, The Defendant :
Palakollu Mahalakshmi,
S/o. Appanna, D.No. 8-22,
Near Post Office, Indrapalem,
Kakinada Rural Mandal.

పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. వాది గారు తనకు మీ వద్ద నుండి రావలసిన బాకీ వసూలు నిమిత్తం పై దావా వేసి ఉన్నందున మీకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్ననూ **ది. 06-01-2023 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై సదరు అభ్యంతరములను తెలియచేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. అట్లు హాజరు కాని ఎడల దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

జె.ఆర్.వి.యస్.వి. సాగర్
వాది తరపు అడ్వకేట్
కాకినాడ.
ది.20-12-2022 కాకినాడ, సెల్: 9949228605

Sec 50 CPC నోటీసు
మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No.48/2021,inEPNo.161/2019,
in Os No.72/2018
Between :
రిమ్మనపూడి కుటుంబ శంకరరావు -పిటిషనల్ - DHR
And
1.కొల్లి సాల్మన్ (Died) -1వ JDR
2. కొల్లి రాజామణి -రెస్పాండెంట్ Proposed L.R.
To:
కొల్లి రాజామణి, W/o.సాల్మన్(Late), 44 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి, డోర్.నెం:4-329/7, C/o.గండి పద్మశ్రీ, S.K.జ్యుయలర్స్ ఎదురుగా, బొమ్మూరు, రాజమహేంద్రవరం, రాజమహేంద్ర వరం మండలం, రాజమహేంద్రవరం Dmc
-రెస్పాండెంట్ Proposed Party

పై నెంబరు దావా గ్రంధమునకు సంబంధించి రెస్పాండెంట్ -Proposed Party యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **ది.06-01-2023,** వాయిదాగా అయి వున్నది. కాబట్టి మీరు ఆ రోజుఉదయం **10.30ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ దాఖలు చేసుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
K.సత్యనారాయణరెడ్డి
T.V.నారాయణరెడ్డి
DHR తరుపు అడ్వకేట్స్,
అనపర్తి